క్లుప్తంగా

నిధులు మంజూరు



ప్రొసీడింగ్ అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లిలో ఉప్పర కులసంఘం భవన నిర్మాణానికి రూ. 3 లక్షల ప్రొసీడింగ్‌ను బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య శనివారం అందించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ మండల కన్వీనర్ గోగు ప్రతాపరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సీతల్ల మోహన్, పూడూరి ప్రవీణ్, తిరుపతి, మోహన్ సాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



పంటను పరిశీలిస్తున్న అధికారులు

వేములవాడరూరల్: మండలంలోని చెక్కపల్లిలో ఉద్యానవన శాఖ అధికారి గోవర్ధన్ రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ఆయిల్‌పామ్ సాగుచేస్తే వాటితో వచ్చే లాభాలు, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలపై వివరించారు. కార్యక్రమానికి ఏవో సాయికిరణ్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాలలో బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం పంపిణీచేశారు. మంత్రి కేటీఆర్ సహకారంతో పలువురు బాధితులకు సాయం అందిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. ఏఎంసీ మాజీచైర్మన్ నర్సింహారెడ్డి, రెండ్ల మధు, నిమ్మల బాబు,శ్రీనివాస్,గోపాల్,దేవానందం, రాజు మాధవరెడ్డి, చందు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన సదుల భాస్కర్ అనారోగ్యంతో బాధపడుతుండగా అతడి చికిత్సకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.1.25 లక్షల ఎల్‌వోసీని శనివారం ఎంపీపీ పడిగెల మానస అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరి శ్రీవాణి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు బైరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

సిరిసిల్లఅర్బన్: పట్టణంలోని వెంకంపేట ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలోస్ఫూర్తిఫౌండేషన్ అధ్యక్షుడు ఆంజనేయులు కాశీరాం, నవీన్,గోపి, మల్లేశం, సంతోష్, సతీశ్ హెచ్‌ఎం రాంప్రసాద్, ఉపాధ్యాయులు రజని, పల్లవి, లావణ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తంగళ్లపల్లి: మండలంలోని రాళ్లపేట జీపీలో 20 ఏళ్లుగా పారిశుధ్య కార్మికుడిగా పనిచేసిన కోలపురం రాజయ్య ఇటీవల మరణించగా బాధిత కుటుంబానికి శనివారం సర్పంచ్ పర్శరాంఆర్థికసాయం అందించారు. పంచాయతీ కార్యదర్శి జరీనా గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

చందుర్తి: మండలంలోని బండపల్లి అంగన్‌వాడీ రెండో కేంద్రంలో సర్పంచ్ న్యాత విజయ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు బుర్ర రేణుక, న్యాత పద్మ, ఆశవర్కర్లు గొర్రె వసంత, మహంకాళి రమణ, తల్లుల కమిటీ సభ్యులు, తల్లులు పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులు చెల్లించాలి

ఇల్లంతకుంట: రైతులు ధాన్యం అమ్మి నెలరోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమకావడం లేదని, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని బీజేపీ మండల అధ్యక్షుడు సంతోష్ పేర్కొన్నారు. రైతులు మళ్లీ నాట్లువేసే సీజన్‌వచ్చినప్పటికీ ధాన్యం డబ్బులు ఎందుకు జమచేయడం లేదని, నాలుగు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయాలని డిమాండ్ చేశారు.

టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

ముస్తాబాద్: మద్దిర ప్రభుత్వ పాఠశాలలో ఎస్సీ విద్యార్థులను కులంపేరుతో దూషించిన టీచర్‌పై చర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడు కాంపెల్లి శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. విద్యార్థులని కూడా చూడకుండా కులంపేరుతో దూషిస్తూ.. టీసీలు తీసుకోవాలని టీచర్ మాట్లాడడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు జ్ఞాపికలు

వేములవాడఅర్బన్: వేములవాడ పట్టణంలోని బోయినపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని 2022-23 విద్యా సంవత్సరంలో పదోతరగతి పరీక్షలలో 9 జీపీఏ సాధించిన సాయి, సుశాల్, జశ్వంత్‌లకు డీఈవో రమేశ్ మెమెంటోలు అందించారు. డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని పోటీతత్వంతో చదివి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

మనస్సు 'దోశె'స్తున్నాయ్..

- అభి'రుచుల' అల్పాహారం.
- వెరైటీల్లో దోశలు లభ్యం..
- ఫుడ్ ప్రియులు మెచ్చుతున్న టిఫిన్..
- కొత్త రుచుల్లో దోశలకు ఆదరణ





సిరిసిల్లటౌన్: పొద్దున్నే బ్రేక్‌ఫాస్ట్ చేసే భోజన ప్రియులను దోశలు మనస్సు దోచేస్తున్నాయి. మినప దోశలు, అట్లు సాధారణంగా ఇంట్లో తయారు చేసుకునేవే. ఐతే ఇప్పుడు భోజన ప్రియుల అభిరుచులకు అనుగుణంగా మార్కెట్లో వెరైటీల్లో దోశలు తినడానికి సిద్ధంగా ఉన్నాయి. మహానగర వాసులకు లభ్యమయ్యే రకరకాల దోశలు ఇప్పుడు సిరిసిల్ల పట్టణ వాసులూ..ఆస్వాదిస్తూ..అదుర్స్ అంటున్నారు. పొద్దున్నే కరకరలాడే దోశలపై ఈవారం సండే స్పెషల్ స్టోరీ మీకోసం..

అభి'రుచుల' అల్పాహారం..

పొద్దున్నే ఇడ్లీ, పూరి, బజ్జీ, వడ, దోశలు బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవడం పరిపాటే. పట్టణ వాసుల్లో ఆహార పద్ధతులు వెరైటీని కోరుకుంటున్నాయి. బ్రేక్ ఫాస్ట్‌లో రొటీన్‌గా కాకుండా దోశలను వివిధ రకాల్లో హోటల్ యజమానులు కస్టమర్లకు అందిస్తున్నారు. హోటల్స్ యజమానులు వెరైటీ దోశలను కస్టమర్లను అందిస్తూ..వ్యాపారాన్ని పెంచుకుంటున్నారు. రోజు రొటీన్‌గా అల్పాహారం చేయకుండా కొత్తదనాన్ని కోరుకునే జిహ్వాచాపల్యం కలవారు రోజుకో వెరైటీలో దోశలు తింటూ.. తమ అభిరుచికి తగ్గట్టుగా అందిస్తున్న హోటల్స్‌ను ఆదరిస్తున్నారు.



లొట్టలు వేయిస్తున్న...క్రిస్పీ దోశ

వివిధ రుచుల్లో లభిస్తున్న దోశలు క్రిస్పీగా..టేస్టీగా ఉంటున్నాయి. వెల్లుల్లి కారంతో పాటు వివిధ రుచుల్లో లభించే దోశలు తింటూ..లొట్టలు వేస్తున్నారు. పేపర్ దోశలు వేయడంలో మాస్టర్లు తమ పాండిత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఫంక్షన్స్‌లో కూడా అల్పాహారంగా వివిధ రకాల దోశలను సప్లయ్ చేస్తున్నారు. సిరిసిల్లలో ఫోన్‌లో ఆర్డర్‌పై అడిగిన రుచుల్లో దోశలు దొరకడంతో కస్టమర్లు కొత్తరుచుల్లో లభించే దోశలను ఆరగిస్తూ..ఆనందిస్తున్నారు. యువత కొత్తగా హోటల్ బిజినెస్‌లో రాణించేందుకు అల్పాహారాలను వెరైటీల్లో అందించడం విశేషం.

పొద్దున్నే..లైట్ ఫుడ్..



ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్‌లో వేడివేడి దోశలు తీసుకుంటే ఆ ఆనందమే వేరు. గతంలో కన్నా..పట్టణంలో వివిధ వెరైటీల్లో దొరుకుతున్న దోశలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇక్కడి ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని హోటల్ నిర్వాహకులు మిల్లెట్ దోశలు, నార్మల్ దోశలు తయారు చేస్తున్నారు.

పృథ్వీధర్‌రావు, సిరిసిల్ల.

రొటీన్‌కు భిన్నంగా..



రొటీన్‌కు భిన్నంగా సిరిసిల్లలో టిఫిన్ సెంటర్లు వెలిశాయి. నిత్యం తీసుకునే అల్పాహారాల్లో వెరైటీ దోశలను అందిస్తున్నారు. హైదరాబాద్, కరీంనగర్ వంటి నగరాల్లో లభించే సరికొత్త రుచుల్లో దోశలు సిరిసిల్ల హోటల్స్ నిర్వాహకులు అందిస్తున్నారు. రోజువారి అల్పాహారంలో కొత్తకొత్త రుచులు ఆస్వాదిస్తున్నాం.

రాజేందర్, సిరిసిల్ల

దోశలు పలురకాలు..

మసాలా దోశ, ప్లేన్ దోశ, ఉల్లిపాయ దోశ సాధారణంగా మనకు తెలిసినవే. సిరిసిల్లలోని పలు హోటల్స్, టిఫిన్ సెంటర్లలో సరికొత్త రుచుల్లో వెరైటీల్లో దోశలను నిర్వాహకులు ప్రవేశపెట్టగా వాటికి ఆదరణ పెరిగింది. సిరిధాన్యాలైన రాగికొర్రల కొత్తిమీర దోశ, బీట్‌రూట్ దోశ , సాధారణ హోటల్స్‌లో 70 ఎంఎం దోశ, ఎమ్మెల్యే దోశ, రవ్వదోశ, పన్నీర్ దోశ, పాలక్ దోశ, వరిపిండిదోశ, పెసరదోశ, వంటి రకరకాల వెరైటీల్లో ఫుడ్ ప్రియులకు టిఫిన్లను అందిస్తున్నారు. ఇవికాకుండా ఉడిపి హోటల్స్‌లో నెయ్యి కారం దోశ, ఆలుదోశ, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్స్‌లో ఎగ్‌దోశలు ఫుడ్ ప్రియులను ఆకట్టుకుంటున్నాయి.

విద్యార్థులకు నగదు పురస్కారాలు



తల్లిదండ్రులను సన్మానిస్తున్న ట్రస్టు ప్రతినిధులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రాణహిత ఎడ్యుకేషన్ ట్రస్టు నగదు పురస్కారాలు అందించింది. వారి తల్లిదండ్రులను సన్మానించింది. గతేడాది ప్రతీ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు అందజేశారు. ట్రస్టు ప్రతినిధులు రమణ, దేవిరెడ్డి, లక్ష్మణ్, సత్యనారాయణ, హెచ్‌ఎం హన్మండ్లు పాల్గొన్నారు.

నగదు పురస్కారం

బోయినపల్లి: మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 2022-23 విద్యాసంవత్సరం పది ఫలితాల్లో ఉత్తమ జీపీఏ సాధించిన నలుగురు విద్యార్థులకు అనంతపల్లికి చెందిన గంగినేని కరుణాకర్, గంగినేని వర్షిత్, గుడ్ల పోచయ్య శనివారం నగదు పురస్కారం అందించారు. ఎస్‌ఓ పద్మ, గుడ్ల పోచయ్య, అశోక్, శ్రీనివాస్ వెంట ఉన్నారు.

మార్పుకోసం మహోద్యమం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

సిరిసిల్లఅర్బన్: దగాపడ్డ తెలంగాణలో మార్పు కోసం మహోద్యమం చేపడుతున్నామని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ సభ్యుడు అక్యారి మహేశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. తొమ్మిదేళ్ల పాలనలో విద్యారంగ వ్యవస్థ కుంటుపడిందన్నారు. పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వపాలనపై రాబోయే రోజుల్లో ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.పాఠశాలలు కళాశాలల్లో బోధన బోధనేతర సిబ్బంది నియామకాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏ బీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేని రంజిత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లోపెల్లి రాజు, నాయకులు కార్తీక్, తిరుపతి, గిరీధర్, మధు, ప్రణయ్, రాకేశ్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి



ముస్తాబాద్‌లో మాట్లాడుతున్న చక్రధర్‌రెడ్డి



చీర్లవంచలో ప్రచారం చేస్తున్న బీజేపీ శ్రేణులు

ముస్తాబాద్: డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని..రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం ఖాయమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కనమేని చక్రధర్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్‌లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా చక్రధర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చలేదన్నారు. కేంద్రంలో మోదీ పాలనలో దేశం అభివృద్ధి బాటలో ఉందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఇప్పటికే ప్రజలు బీజేపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ పట్టణాధ్యక్షుడు మెంగాని మహేందర్, జిల్లా అధికార ప్రతినిధి సంతోష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, పీఏసీఎస్ డైరెక్టర్లు గిరిధర్‌రెడ్డి, దేవేందర్, నాయకులు మీస శంకర్, పద్మ, గోపి, కల్యాణ్, పప్పుల శ్రీకాంత్, బండి శ్రీకాంత్, ఉపేంద్ర, సత్యం, కరుణాకర్, ఎల్లవ్వ పాల్గొన్నారు.

చీర్లవంచలో మహాజన్ సంపర్క్ అభియాన్

తంగళ్లపల్లి: మండలంలోని చీర్లవంచలో శనివారం బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. తొమ్మిదేళ్ల మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, అభివృద్ధిని గ్రామస్తులకు వివరించారు. బీజేపీ నాయకులు వరిబాబు, వేల్పుల మహేశ్, సంపత్, మామిడి వేణు, బొడ్డు ప్రశాంత్, రుద్ర ప్రశాంత్, బస రంజిత్, మల్లేశం, సంపత్ పాల్గొన్నారు.

ఇంటింటా బీజేపీ కార్యక్రమం

సిరిసిల్లఅర్బన్: బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లగిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు బూత్‌లలో ఇంటింటా బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ బీజేపీ చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు శ్రీ గాద మైసయ్య, కోడం రాము, శక్తి కేంద్రం ఇంచార్జీ అనిల్‌కుమార్ , వేముల పోశెట్టి, తదితరులు ఉన్నారు.

కౌశిక్‌రెడ్డిపై ముదిరాజ్‌ల ఆగ్రహం

- సిరిసిల్లలో దిష్టిబొమ్మ దహనం..
- పార్టీలకు అతీతంగా నిరసనలు
- రాస్తారోకో..నిరసనలతో హోరెత్తించిన ముదిరాజ్‌లు



చెప్పులతో కొడుతున్న కార్యకర్తలు, ముదిరాజ్‌లు

సిరిసిల్లటౌన్/వేములవాడ/వేములవాడఅర్బన్/కోనరావుపేట/ఎల్లారెడ్డిపేట: ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై ముదిరాజ్‌ల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఈ మేరకు శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిరసనలు హోరెత్తించారు. జిల్లా ముదిరాజ్ సంఘం మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్శహన్మాండ్లు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైఠాయించారు. అనంతరం కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ..దహనం చేశారు. వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో ముదిరాజ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మలను ముదిరాజ్ కులస్తులు, సంఘం సభ్యులు గ్రామాల్లో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు. కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలోని మూలవాగు బ్రిడ్జి వద్ద, ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్‌లో, వేములవాడ నందికమాన్ వద్ద వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం సభ్యులు కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు.

'వృద్ధుల పోషణ బాధ్యత వారసులదే'



గొడుగులు పంపిణీ చేస్తున్న డీడబ్ల్యూవో లక్ష్మీరాజం

సిరిసిల్లకల్చరల్: వృద్ధుల పోషణ బాధ్యత వారసులదేనని జిల్లా సంక్షేమాధికారి పి. లక్ష్మీరాజం పేర్కొన్నారు. స్థానిక వస్త్రవ్యాపార సంఘం భవనంలో శని వారం సీనియర్ సిటిజన్స్ నిర్వహించిన వేధింపుల నివారణోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వృద్ధాప్యంలో కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఫిర్యాదుచేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. నిర్లక్ష్యానికి గు రవుతున్న వృద్ధుల కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆశ్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం 25మంది వృద్ధులకు గొడుగులు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చేపూరి బుచ్చయ్య, డాక్టర్ జనపాల శంకరయ్య, దొంత దేవదాస్, ఏనుగుల ఎల్లయ్య, కోడం నారాయణ, గౌరిశెట్టి ఆనందం, రాజూరి శేఖర్, కమటాల అశోక్, గజ్జెల్లి రాంచంద్రం, నక్క మనోహర్, తడుక శ్రీహరి, మాదిరెడ్డి అంజనాదేవి, గడ్డం కౌసల్య పాల్గొన్నారు.

మాజీ మావోలపై కేసులు ఎత్తివేయాలి



భట్టితో మాట్లాడుతున్న మాజీ మావో నేతలు

సిరిసిల్లటౌన్: ప్రజా ఉద్యమాల్లో పనిచేసి ప్రస్తుతం సాధారణ జీవితం గడుపుతున్న తమపై ఉన్న కేసులను ఎత్తివేయాలని పూర్వ పీపుల్స్‌వార్ ఉద్యమకారులు కోరారు. సీఎల్పీ నేతగా రాహుల్ జోడో యాత్రను రాష్ట్రంలో కొనసాగిస్తున్న మల్లు భట్టివిక్రమార్కను ఉత్తరతెలంగాణ ప్రాంతాలైన ఉమ్మడి కరీంనగర్, వరంగల్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పూర్వపు పీపుల్స్‌వార్ రాష్ట్ర ప్రత్యేక జోన్ కమిటీ నాయకుడు హరిభూషణ్ నేతృత్వంలో పలువురు మాజీ మావోలు శుక్రవారం కలిశారు. సూర్యాపేట జిల్లా ఉప్పరపాడులో భట్టితో మాట్లాడుతూ.. కొంతకాలంగా కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజాసంక్షేమ కాంక్షలను అభినందించారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల రవాణా పూర్తిగా అరికట్టాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ నిలిపివేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, ఉద్యమాల నుంచి బయటకు వచ్చిన వారికి గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలుచేయాలని కోరారు. ఉత్పత్తుల ఖర్చులకు అనుగుణంగా పంటలకు మద్దతు ధర కల్పించాలని, స్వాధీనం చేసుకున్న ఆదివాసుల పోడు భూములను తిరిగి వారికే అప్పగించాలని, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ తీసుకున్న వరంగల్ డిక్లరేషన్‌ను ఖచ్చితమైన అమలుకు పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు పూర్వపు పీపుల్స్‌వార్ ఉద్యమకారులు మద్దతుగా ఉంటారని పేర్కొన్నారు. భట్టిని కలిసిన వారిలో మాజీ మావో నేతలు రేణుక, సునీత, సాయిరెడ్డి, మంజుల తదితరులున్నారు.

జిల్లా అంతటా చిరుజల్లులు

సిరిసిల్ల: జిల్లా అంతటా శనివారం చిరుజల్లులు కురిశాయి. వానాకాలం ఆరంభం నుంచి సరైన వర్షాలు లేక రైతులు నిరీక్షిస్తున్నారు. శనివారం తెల్లవారుజామున తొలకరి జల్లులు పలకరించాయి. అత్యధికంగా ముస్తాబాద్‌లో 18.8 మిల్లీమీటర్లు, అత్యల్పంగా వేములవాడలో 0.9 మిల్లీమీటర్ల వాన పడినట్లు జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పీబీ శ్రీనివాసాచారి తెలిపారు. రుద్రంగిలో 1.7, చందుర్తిలో 6.5, వేములవాడరూరల్‌లో 1.6, బోయినపల్లిలో 1.2, సిరిసిల్లలో 3.0, కోనరావుపేటలో 12.7, వీర్నపల్లిలో 11.8, ఎల్లారెడ్డిపేటలో 4.5, గంభీరావుపేటలో 8.5, తంగళ్లపల్లిలో 5.7, ఇల్లంతకుంటలో 7.3 మిల్లీమీటర్ల వర్షం పడినట్లు వెల్లడించారు. జిల్లాలో సాధారణ వర్షం పాతం 2.3 మిల్లీమీటర్లు కాగా 6.5 మిల్లీమీటర్లు కురిసింది. జిల్లాలో 88 శాతం లోటు వర్షపాతం రికార్డయింది.

తహసీల్దార్‌కు వీడ్కోలు సన్మానం



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

వేములవాడరూరల్: రూరల్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ బదిలీపై వెళ్తున్నందున కార్యాలయ సిబ్బంది శనివారం ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మూడేళ్లు రూరల్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆయనకు సిబ్బంది శాలువాతో సన్మానించి రాజన్న చిత్రపటం అందించారు. డీటీ వహీదోద్దీన్, అసిస్టెంట్ సృజన, ఆర్ఐ అంజద్, జూనియర్ అసిస్టెంట్ బాలు, వీఆర్‌ఏ అర్జున్, తిరుపతి, రాజేశం, రాజలింగం, రాజేందర్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ



పరిసరాలు పరిశీలిస్తున్న డాక్టర్ మురళీధర్‌రావు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీసీహెచ్‌ఎస్ మురళీధర్‌రావు శనివారం తనిఖీచేశారు. ఆస్పత్రిలో పరిసరాల శుభ్రత, మొక్కల పరిరక్షణను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్యసేవలను తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఇటీవల పీహెచ్‌సీ కాయకల్ప అవార్డుకు ఎంపికవడంపై సిబ్బందిని అభినందించారు. ఫిజియోథెరపీపై సేవల వివరాలుతెలుసుకున్నారు. ఉద్యోగుల హాజరు, శానిటేషన్ వేతనాల చెల్లింపులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురికి కేసీఆర్ కిట్లు అందించారు. వైద్యాధికారి స్రవంతి, వైద్యులు రఘు, ప్రదీప్, సీనియర్ అసిస్టెంట్ హరీశ్, ఫార్మసిస్ట్ వెంకన్న, అరవింద్ తదితరులు ఉన్నారు.

28న హుండీ లెక్కింపు

వేములవాడ: రాజన్న ఆలయ హుండీ ఆదాయాన్ని ఈనెల 28న లెక్కించనున్నట్లు ఈవో కృష్ణప్రసాద్ శనివారం తెలిపారు. ఆలయ అధికారులు, సిబ్బంది సకాలంలో గుడి ఓపెన్‌స్లాబ్‌లో జరిగే హుండీ లెక్కింపునకు హాజరుకావాలని ఆదేశించారు.

నియామకం ..


చందుర్తి కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలిగా కల్యాణి



నియామక పత్రం అందుకుంటున్న కల్యాణి

చందుర్తి: చందుర్తి కాంగ్రెస్ మహిళా మండలి అధ్యక్షురాలిగా భీంరాజు కల్యాణిని నియమిస్తూ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు శనివారం నియామక పత్రం అందించారు. చందుర్తి మండలం రామన్నపేట మాజీ సర్పంచ్‌గా రాజకీయ అనుభవం గల కల్యాణి చందుర్తి మండల మహిళా అధ్యక్షురాలిగా రెండోసారి ఎంపికవడంపై మహిళ నాయకురాల్లు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఇందుకు సహకరించిన జిల్లా మహిళా అధ్యక్షురాలు కామిని వనిత, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్, డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, పీసీసీ మహిళా కార్యదర్శి పాత సత్యలక్ష్మీకి కల్యాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఏబీసీడీ వర్గీకరణ చేయాలి



ఎన్నికైన నూతన కార్యవర్గం

వేములవాడరూరల్: ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి మేకల చంద్రశేఖర్ అన్నారు. రూరల్ మండలం పోచెట్టిపల్లి గ్రామంలో గురువారం మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ చేస్తామని మాటిచ్చి మోసం చేసిందన్నారు. వర్గీకరణ సాధనకు మరో ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. కార్యక్రమంలో ఆవునూరి ప్రభాకర్, గుండా థామస్ తదిరులు పాల్గొన్నారు.

గ్రామకమిటీల నియామకం

ఎమ్మార్పీఎస్ నూతన గ్రామకమిటీలను శనివారం ఏర్పాటుచేశారు. గ్రామఅధ్యక్షుడిగా మ్యాకల జీవన్ ప్రధాన కార్యదర్శిగా మల్యాల శంకర్, ఉపా ధ్యక్షుడిగా మ్యాకల కిరణ్, ప్రచారకార్యదర్శిగా మ్యాకల అరుణ్, కోశాధికారిగా పూడూరు అరవింద్, సహాయ కార్యదర్శిగా గుండా ప్రభుకుమార్, కార్యవర్గ సభ్యులను ఎన్నికయ్యారు.